తషహుద్,తావూజ్ మరియు సూరహ్ ఫాతిహా చదివిన తర్వాత హుజూర్ గారు ఇలా అన్నారు.

జద్ద్ బిన్ ఖైస్ అనే వ్యక్తి యొక్క సంఘటన గురించి చెప్పడం జరిగింది. అతను కూడా కపట విశ్వాసులో ఒకడు, అబ్దుల్లా బిన్ ఉబై తర్వాత కపటులలో రెండవ అతిపెద్ద నాయకుడు.

హుదైబియా ఒప్పందం సమయంలో కూడా అతను విధేయత ప్రమాణం అనగా (బైఅత్) చేయలేదు. అతను అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు కూడా హాజరై యుద్ధానికి వెళ్లకపోవడానికి ఒక సాకు చెప్పాడు. అతను ఇలా అన్నాడు.

"ఓ అల్లాహ్ యొక్క ప్రవక్త! నేను యుద్ధం చేయడానికి వెళ్ళలేను.నాకు సెలవు ఇవ్వండి  మరియు నన్ను ఉపద్రవంలో పడవేయవద్దు. అల్లాహ్ పై ప్రమాణం చేసి ఈ విషయం చెప్తున్నాను!

 నా గురించి నా జాతి ప్రజలకు బాగా తెలుసు, నా కంటే స్త్రీలను ఎక్కువగా కోరుకునేవారు,ప్రేమించేవారు మరెవరూ లేరని, మరియు నేను బను అస్ఫర్ అంటే రోమన్ స్త్రీలను చూస్తే, భరించలేనని నేను భయపడుతున్నాను."

 ఈ అసంబద్ధమైన,పనికిరాని సమాధానం విన్న తర్వాత, అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు "సరే, మీరు వెళ్ళడానికి అనుమతి ఉంది" అని అన్నారు. బద్రి సహచరుడు మరియు చాలా నిజాయితీపరుడు అయిన అతని కుమారుడు హజ్రత్ అబ్దుల్లా బిన్ జద్ (రజి) ఈ విషయాలన్నింటినీ విని నిరాశ చెందారు. "లేదు, అల్లాహ్ పై ప్రమాణం చేసి ఈ విషయం చెప్తున్నాను! మీరు యుద్ధానికి వెళ్లకపోవడానికి కారణం కపటత్వమే.

అల్లాహ్ పై ప్రమాణం చేసి ఈ విషయం చెప్తున్నాను! మీ గురించి అల్లాహ్ యొక్క ప్రవక్తపై ఖురాన్ సూక్తి ఖచ్చితంగా అవతరిస్తుంది. ఒక కథనం ప్రకారం ఈ సూక్తి జద్ద్ ఇబ్న్ ఖైస్ గురించి అవతరించబడిందని చెప్పబడింది:

వారిలో ఒకరు ఇలా అంటారు: నాకు అనుమతి ఇవ్వండి మరియు నన్ను ప్రలోభాలకు గురి చేయవద్దు. తరువాతి కాలంలో అతను పశ్చాత్తాపం చెందాడు.బాగా పశ్చాత్తాపం చెందాడు.హజ్రత్ ఉస్మాన్ గారు ఖలీఫాగా ఉన్న సమయంలో మరణించాడని చెబుతారు.

మదీనాలో, కపట విశ్వాసులు మరియు యూదులు తప్పుడు పుకార్లను వ్యాప్తి చేయడం ద్వారా ముస్లింలను నిరుత్సాహపరిచేందుకు మరియు యుద్ధానికి వెళ్లకుండా ఆపడానికి తీవ్రంగా ప్రయత్నించారు మరియు వారు దీని కోసం వివిధ వ్యూహాలను వాడేవారు. వారు తమ సొంత కేంద్రాన్ని స్థాపించారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఈ కేంద్రాన్ని నాశనం చేయమని ఆదేశించారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన దయ మరియు కరుణ కారణంగా వీరిని క్షమించేవారు.వ్యవస్థకు వ్యతిరేకంగా ఏదైనా ప్రమాదకరమైన కుట్ర జరిగినప్పుడు, దానిని నాశనం, భగ్నం చేయడానికీ కఠినమైన చర్యలు తీసుకునేవారు.

ఈ ప్రాథమిక సూత్రాన్ని గుర్తుంచుకోవాలి, వ్యవస్థకు వ్యతిరేకంగా ఏదైనా విషయం ఉంటే, కఠినమైన చర్యలు తీసుకుంటారు, అక్కడ దయ,జాలి చూపే ప్రశ్న లేదు. కాబట్టి, ఈ సందర్భంలో కూడా ఇలాంటి చర్య తీసుకోబడింది.

కానీ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు వారిలో ఎవరినీ పట్టుకోమని లేదా శిక్షించమని ఆయన ఆదేశించలేదు. దీని ద్వారా ముహమ్మద్ ప్రవక్త గారు దయాసాగరుడు అనే విషయం స్పష్టమవుతుంది.అయినప్పటికీ, ఈ కుట్రల స్థావరం, అంటే ప్రధాన కార్యాలయం నాశనం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా, కొంతమంది అనుచరులు ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్దకు వచ్చి, ఏడుస్తూ తబూక్ యుద్ధం చేయడానికి వెళ్లేందుకు వాహనం ఇమ్మని అడిగారు. అల్లాహ్ యొక్క ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) "నా దగ్గర ఇప్పుడు వాహనం ఏమీ లేదు" అని అన్నారు.ఈ సమాధానం విని వారు ఏడుస్తూ తిరిగి వెళ్ళిపోయారు.

ఒక కథనం ప్రకారం ముహమ్మద్ ప్రవక్త గారు ఈ యుద్ధానికి వెళుతున్నప్పుడు హజ్రత్ ముహమ్మద్ బిన్ మస్లామాను మదీనాలో తన అమీర్‌గా నియమించారు.

మరొక కథనాలలో హజ్రత్ సబా బిన్ ఉమర్ ఫతా, హజ్రత్ అలీ (రజి) మరియు హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమ్ మక్తౌమ్ పేర్లు కూడా వస్తాయి.

తబూక్ యుద్ధం కోసం ముస్లింల సంఖ్య గురించి ఇలా వ్రాయబడింది, యుద్ధానికి అన్ని రకాల బాహ్య సన్నాహాలు చేసిన తర్వాత, అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన చేయడం వైపు మ్రొగ్గుచూపారు. సన్నాహాలు ప్రారంభం నుండి తబూక్ కోసం బయలుదేరే వరకు ఇలా ప్రార్థిస్తూనే ఉన్నారు:

ఓ అల్లాహ్, ఒకవేళ ఈ చిన్న జమాత్ నాశనం అయితే ఈ భూమండలంపై నిన్ను ఆరాధించడానికి ఎవరూ ఉండరు.

ఈ ప్రార్థన ప్రవక్త యొక్క మొదటి యుద్ధం అయిన బదర్ యుద్ధం సందర్భంగా కూడా ప్రస్తావించబడింది. ఇదే ప్రార్థన ఆయన చివరి యుద్ధం సందర్భంగా కూడా ప్రస్తావించబడింది.

అయితే, తీవ్రమైన వేడి, సుదీర్ఘ ప్రయాణం మరియు అనేక ఇతర సమస్యలు మరియు కపట విశ్వాసుల ప్రచారం ఉన్నప్పటికీ, ముప్పై వేల మందితో కూడిన భారీ సైన్యాన్ని సిద్ధం చేశారు.

ఇందులో పది వేల మంది గుర్రపు స్వారీ చేసేవారు ఉన్నారు. ప్రవక్త గారి జీవితంలో ఇదే అతిపెద్ద సైన్యం.

ఆయన తబూక్ యుద్ధంలో అతిపెద్ద జెండాను హజ్రత్ అబూ బకర్‌కు ఇచ్చారు.హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు గురువారం తబూక్ యుద్ధానికి బయలుదేరారని మరియు ఆయన గురువారం ప్రయాణించడానికి ఇష్టపడతారని వివరించారు.

చివరగా, హుజూర్ గారు ఇండోనేషియా గురువు గారైన గౌరవనీయులైన గులాం మొహియుద్దీన్ సులేమాన్, రబ్వా తెహ్రీక్-ఎ-జదీద్ మాజీ డిప్యూటీ న్యాయవాది డాక్టర్ ముహమ్మద్ షఫీక్ సెహగల్ మరియు అమెరికా కు చెందిన పర్వేజ్ మిన్హాస్ భార్య బుష్రా పర్వేజ్ మిన్హాస్ ల సుగుణాలను వివరించి,వారి పరోక్ష అంత్యక్రియ నమాజ్ చదివిస్తానని ప్రకటించారు. మరణించిన వారి క్షమాపణ కోసం మరియు వారి స్థాయి అంతస్తుల కోసం హుజూర్ గారు ప్రార్థించారు.